పత్రికాప్రకటన కాకినాడ నవంబరు18, 2019.

విధులు నిర్వహిస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను కారుణ్య నియామకాల భర్తీ చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ స్పందన సమావేశపు హాలులో కారుణ్య నియామక ఉత్తర్వులు సంబంధిత అభ్యర్థులకు కలక్టరు మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టరు లక్ష్మీశ, తదితరులు అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ కారణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలన్నారు. కె.నాగమణి వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తూ అనారోగ్య కారణాల వలన మరణించగా ఆమె కుమారై కె.వసుధకు వ్యవసాయశాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు కలక్టరు అందజేసారు. అదే విధంగా జి.వెంకటేశ్ పోలీస్ శాఖలో పనిచేస్తూ అనారోగ్య కారణాల వలన మరణించగా అతని కుమారుడు జి.చరణ్ తేజ్ కు సహకారశాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేసారు. అలాగే పి.బుజ్జయ్య పోలీస్ శాఖలో పనిచేస్తూ అనారోగ్య కారణాల వలన మరణించగా అతని కుమారుడు పి.ప్రదీప్ కుమార్‌కు అసిస్టంట్ డైరెక్టరు సర్వే కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్‌గా నియమిత్తూ ఉత్తర్వులు అందజేసారు. ఎన్.నాగేశ్వరరావు ఎక్సైజ్ శాఖ నందు పనిచేస్తూ అనారోగ్య కారణాల వలన మరణించగా అతని భార్య ఎన్.అనంతలక్ష్మికి ఆఫీసు సబార్డినేట్ గా నియవిస్తూ ఉత్తర్వులు కలక్టరు, జాయింట్ కలక్టరు, తదితరులు అందజేసారు.

ఈ కార్యక్రమంలో జెసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, బిసి కార్పోరేషన్ ఇడి ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచారశాఖచే జారీ)